03-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - సేవలో కొత్త-కొత్త ఇన్వెన్షన్లను (ఆవిష్కరణలను) కనుగొనండి, సేవను విస్తరింపజేయండి, సేవా క్షేత్రములో మాతలను ముందుంచడమే సఫలతకు సాధనము"

ప్రశ్న:- ఏ మ్యానర్స్ తో మాట్లాడినట్లయితే అథారిటీతో కూడిన మాటలను మీరు నిరూపించగలుగుతారు?

జవాబు:- పెద్దవారెవరితోనైనా మాట్లాడేటప్పుడు 'మీరు-మీరు' అంటూ మాట్లాడాలి. నీవు-నీవు అంటూ మాట్లాడకూడదు. ఇవి కూడా మ్యానర్స్. మీరు మీ అథారిటీతో మాట్లాడండి కానీ గౌరవాన్ని తప్పకుండా ఇవ్వండి. స్కూలులో ఈ మ్యానర్స్ ను కూడా నేర్పించడం జరుగుతుంది. 2. ఎప్పుడూ అహంకారముతో మాట్లాడకూడదు. జ్ఞానం యొక్క నషాలో సదా హర్షిత ముఖులుగా ఉండండి. హర్షిత ముఖము కూడా చాలా సేవ చేస్తుంది.

పాట:- నేటి ఈ మానవునికి... (ఆజ్ కే ఇస్ ఇన్సాన్ కో...)

ఓంశాంతి. చాలామంది పాపాత్ములుగా అయిపోయారు అన్నది మధురాతి-మధురమైన పిల్లలకు అర్థం చేయించడం జరిగింది. పాపం చాలా పెరిగిపోయింది అని మంచి పిల్లలు పిలుస్తారు. పాపము ద్వారానే మనుష్యులు పతితులుగా అవుతారు. పాపాత్ములను పుణ్యాత్ములుగా తయారుచేయడానికి ఓ పతిత-పావనా రండి అని తలచుకుంటారు కూడా. ఇది పతిత ప్రపంచము, కావున తప్పకుండా ఏదో పావన ప్రపంచము కూడా ఉండేది. నిరాకారీ ప్రపంచాన్ని పావన ప్రపంచము అని అనడం జరగదు. అది శాంతిధామము. పతిత ప్రపంచము మరియు పావన ప్రపంచము మనుష్యుల కొరకే ఉన్నాయి. కలియుగీ ప్రపంచములో పతితులు ఉంటారు. సత్యయుగీ ప్రపంచములో పావనులు ఉంటారు. పతిత-పావనుడైన తండ్రే పావన ప్రపంచాన్ని స్థాపన చేస్తారు. విద్వాంసులు, పండితులు శాస్త్రాలను తయారుచేసారు, వ్యాసుడి పేరు వ్రాశారు. వినిపించినవారి పేరైతే కావాలి కదా. శాస్త్రాలను ఎప్పుడు తయారుచేసారు అన్నది మనుష్యులకు తెలియనే తెలియదు. ఇది పిల్లలైన మీకు తెలుసు, సత్య, త్రేతా యుగాలలో శాస్త్రాలు మొదలైనవి ఉండవు, భక్తి మార్గం యొక్క గుర్తులేవీ అక్కడ ఉండవు. తండ్రి జ్ఞానంతో జిందాబాద్ చేస్తారు. జ్ఞానంతో 21 జన్మలు జిందాబాద్ అవుతారు, తర్వాత మాయ వచ్చి శవాల వలె తయారుచేస్తుంది. ఇది శవాల ప్రపంచము, దీనిని స్మశానవాటిక అని అంటారు. ఈ సమయంలో ఘోర స్మశానవాటిక అని అంటారు. యుద్ధ అయితే అందరిదీ నడుస్తూ ఉంటుంది. మహాభారీ యుద్ధములో పూర్తిగా స్మశానవాటికగా అవుతుంది. వేరే యుద్ధాలలో ఇలా జరగదు. భాగవతములో - జ్ఞాన సాగరుని పిల్లలందరూ సమాధి అవుతారు అన్నట్లుగా రాయబడి ఉంది. మాయ కామ చితిపై కూర్చొబెట్టి అందరినీ భస్మీభూతులుగా చేసేసింది. అందరూ సమాధి అయి ఉన్నారు. ముసల్మానుల ఖురాన్ మొదలైనవాటిలో కూడా ఈ విధంగా ఉంది - సమాధి అయిపోతారు, ఎప్పుడైతే వినాశన సమయం వస్తుందో, అప్పుడు వారిని మేల్కొలిపేందుకు అల్లాహ్ వస్తారు, స్మశానాన్ని మళ్ళీ పరిస్తాన్ గా తయారుచేస్తారు అని. బాబా చెప్పారు - బిర్లా మందిరములో కూడా ఢిల్లీని పరిస్తాన్ గా తయారుచేసినట్లు రాయబడి ఉంది. మరి తప్పకుండా స్మశానవాటికనే పరిస్తాన్ గా తయారుచేసి ఉంటారు. ప్రళయమైతే జరగదు కానీ చాలామంది మరణిస్తారు. సత్యయుగములో కొద్దిమంది మనుష్యులే ఉంటారు. ఒక్క ఆది సనాతన దేవీ-దేవతా ధర్మమే ఉంటుంది. అక్కడ ఈ పాటలో విన్నటువంటి పరిస్థితి ఉండదు. స్వర్గములో ఎవరూ ఎవరికీ దుఃఖాన్ని ఇవ్వరు. ఇక్కడైతే ఎంత దుఃఖాన్ని ఇస్తారు. ఒకరినొకరు హతమార్చుకుంటారు. బాబా వద్దకు సమాచారాలైతే వస్తాయి కదా. ఎవరైనా పరాయి స్త్రీపై ఆకర్షితులైతే తమ స్త్రీని హతమార్చేస్తారు. విషము మొదలైనవి ఇచ్చేస్తారు. ఇది ఉన్నదే పతిత ప్రపంచము, అందుకే ఓ పతిత-పావనా రండి అని పాడుతారు. కానీ స్వయాన్ని పతితులుగా భావించరు. నీవు పతితుడివి అని ఎవరితోనైనా అంటే వారు డిస్టర్బ్ అవుతారు. మనం కూడా పతితులుగా ఉండేవారమని ఇప్పుడు మీకు తెలుసు. తండ్రి పావనముగా తయారుచేస్తున్నారు. ఇప్పుడు ఈ విషయాన్ని ప్రపంచానికి తెలియజేయాలి - పతిత ప్రపంచాన్ని పావనముగా తయారుచేసేవారు శివబాబా, ఎవరి జయంతినైతే మీరు జరుపుకుంటున్నారో, వారు వచ్చేసారు. వాస్తవానికి నియమం ఉండేది - ఏదైనా కొత్త ఆవిష్కరణ జరిగినప్పుడు దానిని రాజుకు చూపించేవారు, అప్పుడు వారు దానిని తమ చేతిలోకి తీసుకునేవారు. ఇప్పుడు రాజులైతే లేరు. ఈ ఆవిష్కరణను అందరికీ తెలియజేయాలి. పరస్పరంలో కలుసుకుని రెసొల్యూషన్ పాస్ చేసి (తీర్మానము ప్రతిపాదించి) వేలాదిమంది సంతకాలను తీసుకొని గవర్నమెంట్ కు సూచనను ఇవ్వాలి. ఆవిష్కరణ గురించి విస్తృతి చేసేందుకు ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుంది. అప్పుడు వారు

ఏర్పాట్లు చేస్తారు. కావున మీరు కూడా అలాగే చేయాలి. ఎవరి జన్మదినము వస్తే, వారి గురించి అర్థం చేయించండి. ఏ రోజు ఎవరి ఉత్సవము ఉంటే, ఆ రోజే వారి గురించి అర్థం చేయిస్తే - ఇది నిజంగానే కరక్ట్ అనిపిస్తుంది అని అంటూ అందరూ అర్థం చేసుకుంటారు. నేటికి 5,000 సంవత్సరాల క్రితం తండ్రి వచ్చారు. భారత్ ఏదైతే ఉన్నతోన్నతముగా ఉండేదో, బంగారు పిచ్చుకలా ఉండేదో, అది పూర్తిగా గవ్వతుల్యముగా అయిపోయింది. దానిని మళ్ళీ పరమపిత పరమాత్మ వజ్రతుల్యముగా తయారుచేస్తారు. వారు బ్రహ్మ ద్వారా ఈ జ్ఞానాన్ని ఇస్తున్నారు.

వాస్తవానికి మనుష్యులు ప్రతి ఒక్కరూ బ్రహ్మాకుమారులు-కుమారీలు అని మీరు అర్థం చేయించవచ్చు, ఇంటి పేరు ఇదే. బ్రహ్మ ద్వారానే బ్రాహ్మణ ధర్మం యొక్క రచన జరుగుతుంది. ఆ తర్వాత దేవత, క్షత్రియ, వైశ్య, శూద్ర - ఇదంతా వంశ వృక్షముగా తయారవుతుంది. మీరు ఈ పండుగల గురించి మంచి రీతిలో అర్థం చేయించవచ్చు. దీపావళి వస్తుంది. ప్రస్తుతం ఇంటి-ఇంటిలోనూ ఘోర అంధకారము ఉందనైతే మీకు తెలుసు. జ్ఞాన సూర్యుడు ఉదయించినప్పుడు అజ్ఞానాంధకారము వినాశనమవుతుంది. తప్పకుండా ఘోర అంధకారము ఉంది. ఏ ఆత్మకు తన తండ్రి గురించి తెలియదు. తండ్రిని తెలుసుకోవడం ద్వారానే అందరి జ్యోతి వెలుగుతుంది. వారిని దీపంలోని వెలుగు అని కూడా అంటారు. కావున ఇటువంటి ముఖ్యమైన పండుగలలో మీరు చాలా మంచి రీతిలో చేయించవచ్చు. మీరు గవర్నమెంటుకు కూడా అర్థం చేయించండి. మీరు ఇప్పుడు విశేషంగా ముందుకు వెళ్ళాలి. మాతలను ముందుంచాలి. ఇందులో పురుషులకు సిగ్గుగా అనిపించకూడదు. కావున మీరు ఎలా మేల్కొలపాలి అన్నది తండ్రి అర్థం చేయిస్తున్నారు. పరస్పరంలో కలుసుకుని సంతకాలు తీసుకొని ఆ తర్వాత అర్థం చేయించండి. మీలోని ప్రతి ఒక్కరూ వాస్తవానికి శివుని పిల్లలు. అంతేకానీ, అందరూ శివుడు అని కాదు. తండ్రి అయితే ఒక్కరే. వారు రచయిత, పతితులను పావనులుగా తయారుచేసేవారు. ఒక మెమోరాండం ను (స్మరణ లేఖను) తయారుచేయాలి. ముఖ్యంగా పెద్దవారు ఎవరైతే ఉంటారో, వారికి తెలియజేయాలి. మీరు మనుష్యులను మేల్కొలుపుతారు, కానీ గంగలో స్నానం చేయడం ద్వారా పావనముగా అవుతామని మనుష్యులు భావిస్తారు. కానీ గంగ అయితే పతిత-పావని కాదు. పతిత-పావనుడు ఒక్క నిరాకారుడు మాత్రమే. జ్ఞాన వర్షాన్ని కురిపించేది జ్ఞాన సాగరుడైన వారే, ఇక మిగిలినదంతా అంధ విశ్వాసము. ఇప్పుడు పిల్లలైన మీకు అథారిటీ లభించింది. కుమారీల ద్వారా జ్ఞాన బాణాలను వేయించారు అని శాస్త్రాలలో రాసి ఉంది. మంచి-మంచి పిల్లలు ఈ పని చేయవచ్చు. భాషణలు మొదలైనవి చేయవచ్చు. సైన్యములో నంబరువారుగా అయితే ఉంటారు కదా. మాట్లాడడంలో కూడా మ్యానర్స్ ఉండాలి. తమ కన్నా పెద్దవారిని ఎల్లప్పుడూ 'మీరు-మీరు' అని అనడం జరుగుతుంది. కానీ చదువుకోని పిల్లలు, 'మీరు' కు బదులుగా 'నువ్వు-నువ్వు' అంటూ మాట్లాడుతారు. చదువు ద్వారా కూడా బుద్ధిలో మ్యానర్స్ వస్తాయి. టీచర్లు ఎంతైనా మంచిగా ఉంటారు, వారు చదివించి పదవిని పొందేందుకు యోగ్యులుగా తయారుచేస్తారు. క్యారెక్టర్ గురించి కూడా రిజిస్టర్ లో రాస్తారు. ఈ రోజుల్లో అంత మంచి క్యారెక్టర్ కలవారు లేరు. ప్రపంచంలో అశుద్ధతయే అశుద్ధత ఉంది. ఎటువంటి పరిస్థితి ఏర్పడింది... అని పాటలో కూడా విన్నారు కదా. ఓహో మన భారత్ ఎలా ఉండేది - అన్నది పిల్లలైన మీకు తెలుసు. భారత్ స్వర్గముగా ఉండేది. ఇదంతా మీ ఊహ అని సన్యాసులు అంటారు. స్వర్గము అంటే ఏమిటి అన్నది వారికేమి తెలుసు. అయితే వారి నుండి ఎవరైనా వెలువడితే అప్పుడు చూసి ఎంతో సంతోషిస్తారు. ఈ చిత్రాలు చాలా మంచి వస్తువులు. పాండవులవి పెద్ద-పెద్ద విగ్రహాలు తయారుచేస్తారు. ఇంత పెద్దగా ఏమైనా ఉండేవారా. రావణుడిని ఎంత పెద్దగా, 100 అడుగుల పొడవుగా తయారుచేస్తారు. రోజురోజుకు ఇంకా పొడవుగా తయారుచేస్తూ ఉంటారు. రావణుని ఆయువు పెరిగిపోయింది. అతను వచ్చి 2,500 సంవత్సరాలు అయ్యింది. కావున మీరు దసరా నాడు కూడా మంచి రీతిలో అర్థం చేయించవచ్చు. ఇది రావణుని రాజధాని, దీనిని ఆసురీ ప్రపంచము అని అంటారు. వార్తాపత్రికలలో కూడా - ఇది రాక్షస ప్రపంచము అని ఎవరో రాసారు. మీరు ఆసురీ రాజ్యం అని ఎందుకు అంటారు అని ఒకవేళ ఎవరైనా అడిగితే, ఇలా చెప్పండి - ఫలానావారు వార్తాపత్రికలో కూడా ఇది రావణ రాజ్యం అని అన్నారు, తండ్రి కూడా ఎప్పుడైతే వచ్చారో, అప్పుడు ఇది ఆసురీ ప్రపంచము అని చెప్పారు. దైవీ రాజ్యమైతే సత్యయుగములో ఉంటుంది. ఇలా-ఇలా కలిసి సలహాలను తీయాలి.

లక్ష్యము-ఉద్దేశ్యము స్పష్టంగా ఉంది. బయట బోర్డుపై కూడా లక్ష్యము-ఉద్దేశ్యము రాసి ఉంది. ఏ స్కూలులోనూ అంధ విశ్వాసం యొక్క విషయం ఉండదు. సత్సంగాలు ఏవైతే ఉన్నాయో, అక్కడ వేదాలు మొదలైనవన్నీ అంధవిశ్వాసంతో వింటారు. అర్థమేమీ ఉండదు. ఇప్పుడు తండ్రి అంటారు - ఓ భారతవాసులారా, మీరు పెద్ద-పెద్ద వేదాలు-ఉపనిషత్తులు మొదలైనవి ఎప్పటి నుండి చదువుతూ వచ్చారు? సత్యయుగము నుండి అని అయితే అనరు. అక్కడ ఈ భక్తి మార్గపు అంశము కూడా ఉండదు. దీనిని భక్తి సాంప్రదాయము అని అంటారు. అర్ధకల్పం బ్రహ్మ యొక్క రాత్రి ఉంటుంది, భక్తి మార్గం ప్రారంభమవుతుంది. భగవంతుడు తప్పకుండా వస్తారు, కావుననే శివ జయంతి జరుపుకోబడుతుంది. లేదంటే

ఆ నిరాకారుడు ఎలా వస్తారు? తప్పకుండా శరీరాన్ని ఆధారముగా తీసుకొని ఉంటారు. తండ్రి బ్రహ్మా తనువునే ఆధారముగా తీసుకుంటారని మీకు తెలుసు. వారు భారత్ లోకే రావాల్సి ఉంటుంది. తండ్రి జన్మ కూడా భారత్ లోనే జరుగుతుంది. బ్రహ్మా జన్మ కూడా భారత్ లోనే జరుగుతుంది. బాబా విరాట రూపం కోసం కూడా అర్థం చేయించారు. ఈ బ్రాహ్మణ ధర్మం పిలక వంటిది. ఇప్పుడు ప్రాక్టికల్ గా మీరు అలా ఉన్నారు కదా. బ్రాహ్మణులైన మనపైన నిరాకార శివబాబా ఉన్నారు, ఆ తర్వాత బ్రహ్మా తనువును చూపించవలసి ఉంటుంది. వీరు సరస్వతి మరియు ఇది బ్రాహ్మణ కులము, ఆ తర్వాత దేవతా కులము, క్షత్రియ కులము... ఉంటాయి, ఇన్ని-ఇన్ని జన్మలు తీసుకుంటారు. ఇది పూర్తిగా స్పష్టంగా, ఖచ్చితముగా తయారవ్వగలదు. ఇది బ్రహ్మా యొక్క రాత్రి, సరస్వతి యొక్క రాత్రి మరియు బ్రహ్మావంశీయుల యొక్క రాత్రి. పగలులో మళ్ళీ అందరూ బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతారు. పాయింట్లు అయితే పిల్లలకు ఎన్నో ఇవ్వడం జరుగుతుంది, వాటిని ధారణ చేయాలి. అంతేకానీ, ఒక చెవితో వినడము, మళ్ళీ బయటికి వెళ్ళగానే అవి సమాప్తమైపోవడం కాదు. ఇతర సత్సంగాలలో కథలు మొదలైనవి విని వెళ్ళిపోయినట్లు కాదు. ఇక్కడ మీకు ప్రత్యక్ష ఫలము లభిస్తుంది. ఈ చదువు ద్వారా మనం మనుష్యుల నుండి దేవతలుగా అవ్వాలని మీకు తెలుసు. అక్కడ లక్ష్యము-ఉద్దేశ్యము ఏమీ లేదు.

తండ్రి ఎంతో అర్థం చేయిస్తారు, కానీ ఎవరో అరుదుగా వెలువడుతారు. కొందరైతే ద్రోహులుగా కూడా అవుతారు. ఇది యుద్ధ మైదానము అని అర్థం చేయించాలి. మాయ చాలా శక్తివంతమైనది. కొందరు ఫెయిల్ అయిపోతారు. ఇది కూడా డ్రామా యొక్క ఆట. అందరూ విజయాన్ని పొందగలరా. మేము మాయా రావణుడితో ఓడిపోయాము అని పిల్లలకు తెలుసు. ఇది గెలుపు-ఓటముల ఆట. మాయతో ఓడిపోతే ఓటమి. మనం బాబా ద్వారా విశ్వానికి యజమానులుగా అవుతామని మీకు తెలుసు. ఈ నషా స్థిరముగా ఉండాలి. నషా ఎందుకు తెగిపోతుంది? విశ్వానికి రచయిత అయిన తండ్రి ద్వారా చదువుకుంటున్నారు! నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవుతున్నారు! విద్యార్థులు ఏమైనా చదువును మరియు చదివించేవారిని మర్చిపోతారా. మరి ఇక్కడ ఎందుకు మర్చిపోతారు? ఇంటికి వెళ్ళగానే పూర్తిగా మర్చిపోతారు. ఇక్కడ చాలా నిశ్చయబుద్ధి కలవారిగా అవుతారు. ఎన్ని కన్నీళ్ళు కారుస్తారు, ఇక్కడి నుండి ఇంటికి వెళ్ళారంటే ఇక ఉత్తరం కూడా వ్రాయరు. అనన్యులైన పిల్లలు ఎవరైతే గైడ్ గా అయి వస్తారో, వారు కూడా మర్చిపోతారు. బాబా, మేము మీ సేవలో తత్పరులై ఉన్నాము అని కనీసం సేవా సమాచారాన్ని అయితే వ్రాయాలి. లేదంటే బాబా, మాయ సమాధి చేసేసింది అని భావిస్తారు. ఇటువంటి బాబా, ఎవరైతే విశ్వానికి యజమానులుగా తయారుచేస్తారో, వారినైతే నిరంతరము స్మృతి చేయాలి అని బుద్ధి కూడా చెప్తుంది. కానీ పిల్లలు నెల-నెల అంతా కూడా స్మృతి చేయరు, ఉత్తరాలు వ్రాయరు. మాయ కొందరిని పూర్తిగా శవాలుగా చేసేస్తుంది. జీవిస్తూ ఉండి కూడా ఉత్తరం వ్రాయరు అంటే, ఇక మరణించిన తర్వాత ప్రసక్తే లేదు. ఎప్పుడైతే వారు స్వయం వ్రాస్తారో, అప్పుడే బాబా కూడా ఉత్తరం రాస్తారు. ఎవరైతే బాబాను స్మృతి చేస్తారో, వారే కర్మాతీతులుగా, సదా ఆరోగ్యవంతులుగా అవుతారు. బాబా యొక్క వారసత్వమైతే తప్పకుండా గుర్తుకు రావాలి. స్థిరమైన నషా కూడా ఎక్కాలి. ఈ సమయంలో పిల్లలైన మీకు స్మృతి ద్వారానే నోరు తీపి అవుతుంది. సృష్టి యొక్క రాజ్యం రూపీ వెన్న మనకు లభిస్తుందని మీకు తెలుసు. శ్రీకృష్ణుని నోటిలో వెన్నను చూపిస్తారు అనగా అది విశ్వ రాజ్యము. యజమానత్వములో కూడా స్థాయిలు ఉన్నాయి కదా. ఎవరు ఎంత చేస్తే, వారు అంత పొందుతారు. బాబా మనల్ని చదివిస్తున్నారని మీకు తెలుసు. పరమపిత అని అంటారు కదా! కావున తండ్రి నుండి తప్పకుండా వారసత్వం లభిస్తుంది. మాత, పిత ఉండాలి, అప్పుడే పిల్లలు జన్మిస్తారు, అప్పుడే వారసత్వం లభిస్తుంది. మీరే మాత-పిత, మేము మీ పిల్లలము, మీరు సహజ రాజయోగాన్ని నేర్పించడం వలన మేము స్వర్గానికి యజమానులుగా అవుతాము అని అంటారు కూడా. మూడు సైన్యాలైతే తప్పకుండా నిలబడి ఉన్నాయని అర్థం చేయించాలి. వినాశ కాలములో విపరీత బుద్ధి కలవారు - అంతమయ్యారు. ఇకపోతే, ఎవరికైతే భగవంతుని పట్ల ప్రీతి ఉందో, వారు స్వర్గానికి యజమానులుగా అయ్యారు. గవర్నమెంటుకు సూచన ఇవ్వడము మన కర్తవ్యము. పెద్ద-పెద్ద ఆఫీసర్లు ఎవరైతే మిమ్మల్ని కలుస్తారో, వారితో కూడా సంతకాలు తీసుకోవచ్చు, అప్పుడు వారు సంతోషపడతారు. వీరు చాలా మంచి కార్యము చేస్తున్నారు అని భావిస్తారు. కష్ట పడండి. ఇందులో అంతా సంభాళించడానికి తీరిక కూడా ఉండాలి. సేవను పెంచేందుకు చాలా యుక్తులు ఉన్నాయి. కానీ పిల్లల్లో అక్కడక్కడా అహంకారం వచ్చేస్తుంది, లేక అతి చనువులోకి రావడం వలన చాలా నష్టం కలిగిస్తారు. జ్ఞానం యొక్క నషాతో ముఖము సదా హర్షిత ముఖముగా ఉండాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక

పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. లక్ష్యము-ఉద్దేశ్యము ఎదురుగా ఉంచుకొని పురుషార్థము చేయాలి. దైవీ మ్యానర్స్ ను ధారణ చేయాలి. ఒక చెవితో విని ఇంకొక చెవితో వదిలేయకూడదు.

2. విశ్వ రచయిత అయిన తండ్రి మనల్ని చదివిస్తున్నారు, వారికి మనం విద్యార్థులము - ఈ నషాలో ఉండాలి. సేవలో భిన్న-భిన్న యుక్తులను కనుగొని అందులో బిజీగా ఉండాలి.

వరదానము:- తండ్రి ద్వారా ఇవ్వబడిన ఖజానాలను మననం చేసుకుంటూ తమవిగా చేసుకునే సదా హర్షిత, సదా నిశ్చింత భవ

పిల్లలైన మీరు మననం చేసే లేదా స్మరణ చేసే చిత్రాన్ని భక్తి మార్గంలో విష్ణువుగా చూపించారు. సర్పాన్ని పానుపుగా చేసుకున్నారు అనగా వికారాలు ఆధీనమైపోయాయి. మాయతో ఓడిపోయే విషయంలో లేక యుద్ధం చేసే విషయంలో చింత ఏమీ లేదు, సదా మాయాజీతులుగా అనగా నిశ్చింతులుగా ఉన్నారు. రోజు జ్ఞానం యొక్క కొత్త-కొత్త పాయింట్లను స్మృతిలో ఉంచుకొని మననం చేసినట్లయితే చాలా ఆనందం కలుగుతుంది, సదా హర్షితముగా ఉంటారు ఎందుకంటే తండ్రి ద్వారా ఇవ్వబడిన ఖజానాను మననం చేస్తే అది తమదిగా అనుభవమవుతుంది.

స్లోగన్:- ప్రతీకారం తీర్చుకోకూడదు, పరివర్తన అయి చూపించాలి - ఎవరి లోపలైతే సదా ఈ శుభ భావన ఇమర్జ్ అయి ఉంటుందో, వారే స్వ పరివర్తకులు.